నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

శనివారం | నవంబర్ 09, 2024 | www.navatelangana.com

'హ్యాపీ బర్త్‌డే' సీఎం

- ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'హ్యాపీ బర్త్‌డే' ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో కూర్చుని వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచి వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ ప్రిన్సిపాల్ సాయిలు, శ్రీరామ్, కిషోర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఆయా పాఠశాలల్లో నేషనల్ అచీవ్మెంట్ సర్వే 3వ పరీక్షను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యం గుర్తింపునకు ఈ పరీక్షను నిర్వహించినట్టు సిఆర్పి మహమ్మద్ తెలిపారు. మండలంలోని మోసంపూర్ పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

సత్వర న్యాయం అందించడమే

లీగల్ సర్వీస్ అథారిటీ ధ్యేయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- లీగల్ సర్వీస్ డే సందర్భంగా ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి ఒక్కరికీ సత్వర న్యాయం అందించడమే లీగల్ సర్వీస్ అథారిటీ ముఖ్య ధ్యేయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో నవంబర్ 9న లీగల్ సర్వీస్ డేను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు న్యాయధికారులు, న్యాయవాదులు, పలు విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా జడ్జి సునీత కుంచాల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా కోర్టు కేసులతో ఇబ్బంది పడుతున్న వారికి సత్వర న్యాయం జరగడానికి లీగల్ సర్వీసెస్ అథారిటీ ఓ చక్కని వేదిక అని అన్నారు. సమాజంలో ఉండే ప్రజలందరికీ న్యాయం చేయడానికి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. అదే విధంగా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయవాదులకు ఫీజులు చెల్లించని ఆర్థిక భారంతో ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పేదవారికి లీగల్ అథారిటీ సర్వీసెస్ ఉచితంగా కేసులు వాదిస్తుందని తెలిపారు. సంవత్సరానికి మూడు లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారికి పూర్తిగా న్యాయ సేవాధికార సంస్థనే ఓ న్యాయవాదిని ఏర్పాటు చేసి కేసులు వాదిస్తుందని సూచించారు. అదేవిధంగా మహిళలందరికీ, ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు కూడా లీగల్ సర్వీస్ ద్వారా ఉచితంగా కేసులు వాదిస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ ప్రధాన కార్యదర్శి పద్మావతి, డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ శైలజరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు ఆశ నారాయణ, రాజ్ కుమార్ సుబేదార్, మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వరి ధాన్యం..

దేశానికే బ్రాండ్ అంబాసిడర్

- పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్రసింగ్ చౌహాన్
- కలెక్టర్‌తో కలిసి పలు కొనుగోలు కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ-భిక్కనూర్/సదాశివనగర్/కామారెడ్డి

రాష్ట్రంలో పండుతున్న వరి ధాన్యం దేశానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో గల సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పచ్చిగా ఉన్నప్పుడే కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తున్నారని, దీనివల్ల బియ్యం దెబ్బతిని రాష్ట్రానికి ఉన్న బియ్యపు బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని తెలిపారు. పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర రైతులు పండించిన బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రం ఉత్పత్తితో పాటు క్వాలిటీని కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సిఎంఆర్ పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించనున్నట్టు వివరించారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు.



ధాన్యం తేమను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్రసింగ్ చౌహాన్

మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరించి మిల్లింగ్ చేస్తున్నట్టు వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రైతుల వద్దకే ప్రభుత్వం కొనుగోలుకు వస్తుందని, వరి కొనుగోలు జరిగిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహరావు, జిల్లా సహకార అధికారి రాంమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గాండ్ల సిద్ధ రాములు, మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి అధికారులు రైతులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్ చౌహాన్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్‌తో కలిసి పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి.. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయా అని ఆరా తీశారు. ధాన్యం

రైస్‌మిల్లర్లు, అధికారులతో సమావేశం..

కామారెడ్డి : తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యానికి మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ.. జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, మహారాష్ట్ర, కర్నాటక నుంచి అక్రమ రవాణా అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు.

విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్‌లో వెంటవెంటనే వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి గందరగోళం, పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.

ఫామాయిల్ సాగుతో అధిక లాభాలు

- ఫామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తా
- రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రభుత్వ ప్రోత్సాహంతో సంప్రదాయ పంటలకు స్వస్తి పలికి, పెట్టుబడి తక్కువ.. దీర్ఘకాలిక రాబడి వచ్చే ఫామాయిల్ పంటను సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం బీర్కూర్ మండలం రైతునగర్‌లోని రైతువేదికలో జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఫామాయిల్ పంటపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి సంతోషి రాణి రైతులకు ఫామాయిల్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లాభాలు తెచ్చే పంటలు పండించడంపై దృష్టి పెట్టాలన్నారు. మూడేండ్లు శ్రమిస్తే 30 ఏండ్ల పాటు ఆదాయాన్నిచ్చే ఆయిల్‌ఫామ్ సాగువైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. ఫామాయిల్ పంట సాగుకు పెటుబడి తక్కువ.. రాబడి ఎక్కువగా ఉండడం, ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా సంప్రదాయ పంటల సాగుతో రైతులు నష్టాలు మూటగట్టుకుంటున్నారని అన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలన్నారు. మన దేశం ఏటా రూ.లక్ష కోట్ల విలువైన వంట నూనెలను దిగుమతి చేసుకుంటుందని, ఇందులో అత్యధికం ఫామాయిలేనని తెలిపారు. ఇంతకు ముందు ఆయిల్‌ఫామ్ పంటకు కోస్తా, ఖమ్మం జిల్లాలోనే సాగుకు అనుకూలం అనేవారని అయితే నూతనంగా నేలలు, వాతావరణాన్ని పరిశీలించి తెలంగాణలోని మిగతా జిల్లాలలో సుమారుగా ఏడు లక్షల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమని నిర్ధారించారని తెలిపారు. ఫామాయిల్ పంట ఎకరాకు 57 మొక్కలు నాటవచ్చునని, ఈ మొక్కలను ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుందన్నారు. మొదటి మూడేండ్లు దిగుబడి రాకపోయినా అంతర పంటలు వేసుకుని ఆదాయం సమకూర్చుకోవచ్చునని అన్నారు. సబ్సిడీపై మొక్కలను సరఫరా చేయడమే కాకుండా, మొక్కలను పెంచడానికి నాలుగేండ్లు ఉద్యానశాఖ నిధులను అందిస్తుందన్నారు. నమ్మకమైన దిగుబడిని ఇచ్చే పంట ఆయిల్‌ఫామ్, ప్రస్తుతం టన్ను రూ.19,000 రైతుకు అందుతుందన్నారు. ఏడాదికి ఎకరాకు 15 నుంచి 17 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కూలీల అవసరం పెద్దగా ఉండదని, కోతులు, చీడపీడల బెడద లేదన్నారు. తుఫాన్లు, వడగండ్ల వానలకు నష్టపోదని, మార్కెట్‌కు ఢోకా లేదన్నారు. విస్తీర్ణం పెరిగితే బాన్సువాడ డివిజన్ పరిధిలో ఫామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయిస్తాన్నారు. ఆయిల్ ఫామ్ పొలాల చుట్టూ మలబార్ వేప నాటితే అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. డిమాండ్ ఉండి మార్కెట్‌లో అధిక ధర లభించే పంటలను సాగు చేయాలని సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా పుష్కలంగా సాగునీరు అందుతుందని, నీరు అవసరమైన పంట కాబట్టి నీటికి ఢోకా లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి జ్యోతి, బాన్సువాడ డివిజన్ ఏడిఏ లక్ష్మి ప్రసన్న, బాన్సువాడ డివిజనల్ ఉద్యాన అధికారిని సంతోషి రాణి, ఆయిల్‌పామ్ ఏరియా మేనేజర్ మోహన్, బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-ఎడపల్లి

రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. శుక్రవారం మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా 670 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై అన్ని రకాలుగా సామగ్రి అందుబాటులో ఉంచామని వివరించారు. కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని, ఈ మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. అన్ని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు, రైతులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేత

కంప్యూటరీకరణలో

పొరపాట్లు జరగొద్దు

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో
- ఆన్‌లైన్ సెంటర్ల పరిశీలన

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 9వ తేదీ నుంచి చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎప్పటికప్పుడు కంప్యూటర్లలో నమోదు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కంప్యూటరీకరణలో పొరపాట్లు జరగొద్దని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలిపారు. అందులో భాగంగా ఎన్యుమరేటర్లు ప్రస్తుతం సర్వేకోసం ఇంటింటికి కుటుంబాలను గుర్తిస్తూ స్టిక్కర్లు వేస్తున్న విషయం తెలిసిందే. 9వ తేదీ నుంచి అధికారులు సూచించిన నిబంధనల మేరకు ఎన్యూమరేటర్లు సర్వే చేయనున్నారు. అయితే సర్వే చేసిన కుటుంబాల వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్లలో నమోదు చేయవలసి ఉంది. అందుకోసం శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సాలూర, బోధన్ మండలాల్లో ఎంపిక చేసిన ఆన్‌లైన్ సెంటర్లను పరిశీలించారు. సర్వే చేసిన వివరాలు నమోదు చేయడానికి కంప్యూటర్లు సిద్ధంగా ఉన్నాయా లేదా అంటూ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కంప్యూటరీకరణ చేయాలని ఆయన ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట సాలూర తహశీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకులు కృష్ణ ఉన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో

విద్యార్థులతో

మధ్యాహ్న భోజనం చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల ఎంఈఓ నాగయ్య శుక్రవారం నాగన్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈనెల 30న నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలో భాగంగా బోధన్ మండలంలోని అన్ని పాఠశాలలో 3వ, 6వ, 9వ తరగతులకు శుక్రవారం పరీక్ష నిర్వహించారు. నాగన్‌పల్లి పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థుల పరీక్ష తీరును ఆయన పరిశీలించారు. 30వ తేదిన జరిగే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయుడు నిజాముద్దీన్ ఉన్నారు.



రైస్‌మిల్‌ను పరిశీలిస్తున్న అధికారి

రైస్‌మిల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్

అధికారుల దాడులు

- 560 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం, రైస్‌మిల్ సీజ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్‌లోని ఓ రైస్‌మిల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి భారీగా రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. స్థానికంగా ఉన్న వజ్ర రైస్‌మిల్లులో రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతుందనే సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసుల సహాయంతో తనిఖీలు నిర్వహించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు తనిఖీలు కొనసాగాయి. తనిఖీల్లో 560 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. రైస్‌మిల్ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి శ్రీనివాస్, ఎస్‌ఐ నాగనాథ్, సిబ్బంది పాల్గొన్నారు. కాగా గతంలోనూ ఇదే మిల్లులో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించగా పెద్దమొత్తంలో రేషన్ బియ్యం పట్టుబడింది. అయినా మిల్లు యజమాని తీరు మార్చుకోలేదు. దర్జాగా పీడీఎస్ రీసైక్లింగ్ నిర్వహించడం గమనార్హం.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

- విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి
- జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ జి.రమణ



మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ రమణ


నవతెలంగాణ-రామారెడ్డి

విద్యార్థులు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ జి.రమణ సూచించారు. జిల్లా మానసిక ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై శుక్రవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. జిల్లా మానసిక వైద్యాధికారి జి.రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రధానంగా మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని అధిగమించడానికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. ఈ దశలో విద్యార్థులు ప్రేమ సంబంధిత ఆకర్షణలకు లోనవుతారని.. అది కేవలం వయసు రీత్యా వచ్చే ఆలోచనలేనని వాటి పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మత్తు పదార్థాల జోలికి అస్సలు వెళ్ళకూడదని తెలియజేశారు. మొబైల్ వినియోగాన్ని కేవలం సమాచార సేకరణకు మాత్రమే వినియోగించాలని, వినోదం కోసం వినియోగిస్తే మొబైల్ ఫోన్లకు బానిసలవుతామని, చదువుపై శ్రద్ధ తగ్గుతుందని తెలిపారు. పరీక్షా కాలంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని, ముందు నుండే ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని, అందుకు తగ్గ వాతావరణాన్ని సృష్టించుకోవాలని సూచించారు. మానసికంగా ఎటువంటి సమస్యలు వచ్చినా దగ్గర్లోని వైద్య అధికారిని గాని, సైకియాట్రిస్ట్‌ని సంప్రదించాలని సూచించారు. ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416ను సైతం వినియోగించుకొని కౌన్సెలింగ్ పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాం, జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్, అధ్యాపకులు సురేందర్ రెడ్డి, హరిసింగ్, బాబు, సౌందర్య, ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో ఎస్ఐ

- స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు రూ.20 వేలు లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధిత రైతు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-వర్ని



ఓ వ్యక్తితో జరిగిన గొడవలో రైతుపై కేసు నమోదు కాగా.. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్ఐ ఆ రైతు వద్ద రూ.20వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో రైతు వద్ద నుంచి ఎస్ఐ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటుచేసుకుంది.

వివరాలు మెయిన్‌లో..

సర్వే ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్


తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని చెంగల్ మరియు బడా భీంగల్ గ్రామాల్లో సమగ్ర సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ అంకిత్ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఎన్యుమరేటర్‌లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, మండల రెవెన్యూ అధికారి, సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పరిశీలన


సర్వేను పరిశీలిస్తున్న ఈరవత్రి అనిల్

నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వే, స్టిక్కరింగ్, కుటుంబ వివరాల నమోదు ప్రక్రియను శుక్రవారం రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి పీడి రసూల్ బి, ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ ఏ శ్రీధర్, ఎంపీఓ గంగామోహన్, సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడలేశ్వర మందిర నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ నిర్వహిస్తున్న రజక సంఘం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో నల్ల చెరువు వద్ద రజకుల కులదైవమైన మడలేశ్వర మందిర నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వర మందిర నిర్మాణాన్ని చేపట్టారు. ఈఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సోమ దశరథ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నూతనంగా చేపడుతున్న మడలేశ్వర మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు జంగం వెంకటేష్ మాట్లాడుతూ రజక సంఘ సభ్యుల సహకారంతోపాటు దాతల ఆర్థిక సహాయంతో మడలేశ్వర మందిర నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.మందిర నిర్మాణానికి ఇతర దాతలు ఆర్థిక తోడ్పాటు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సుంకరి విజయ్, అవారి సత్యనారాయణ, గంగారెడ్డి, బద్దం రమేష్ రెడ్డి, రజక సంఘం కోశాధికారి ఇంచురాల సాగర్, సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆలూర్ సొసైటీ సీఈఓ తొర్తి మల్లేష్



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ సీఈవో తొర్తి మల్లేష్ శుక్రవారం తెలిపారు. సొసైటీ అధ్యక్షులు తంబూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సొసైటీ పరిధిలోని ఇస్సపల్లి, గగ్గుపల్లి, ఆలూరు, దేగాం, మచ్చర్ల గ్రామాల్లో వరి కొనుగోలు ముమ్మరం చేసినట్టు తెలిపారు. సొసైటీ పరిధిలో 3,800 రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని, ప్రస్తుతం 15 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. వచ్చే డిసెంబర్ 10 వరకు కొనుగోలు పూర్తి అవుతుందని, ప్రైవేటు వ్యక్తులకు విక్రయించొద్దని, దీంతో బోనస్ నష్టం జరుగుతుందని తెలిపారు. సన్నపు వడ్ల కొత్త సంచులకు ముద్ర వేయడం ఇబ్బందిగా ఉందని అన్నారు. త్వరితగతిన ఒక లక్ష క్వింటాళ్ల కొనుగోలు చేసి, సొసైటీ పరిధిలోని రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు


టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారి డా. కిరణ్ దేశ్ పాండే

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని అమ్రాద్ తండా, మానిక్ బండార్, మానిక్ బండార్ తండా గ్రామాల్లో పశు వైద్యాధికారులు డా. కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా 1048 పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు తెలిపారు. ఈ సందృంగా వారు మాట్లాడుతూ ప్రతిరైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టోకాలు వేయించాలని అన్నారు. ఈ వ్యాధి వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుందని, అతిజ్వరం, కాలిలో పుండ్లు, నోటి పండ్లు ఎక్కువగా ఉంటాయని, తద్వారా పునరుత్ప సామర్థ్యం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో విఎల్ఓ వినిత, జేవీఓ కల్యాణి, విఏ పాశా గంగధర్, ఓ ఎస్ పుష్ప, హెచ్ ఏ మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్, రైతులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహాలను తనిఖీ చేసిన చీఫ్ వార్డెన్


విద్యార్థులతో మాట్లాడుతున్న చీఫ్ వార్డెన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి ఆదేశాల మేరకు బాలుర పాత, కొత్త వసతి గృహాలను చీఫ్ వార్డెన్ డాక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డెన్ డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ కిరణ్ రాథోడ్ తో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రెండు వసతి గృహాల్లోని విద్యార్థులను మెస్ కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమైన సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. చీఫ్ వార్డెన్ మహేందర్ రెడ్డి హాస్టల్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సమయ పాలనతో పాటు హాస్టల్లో శుభ్రంగా ఉంచాలని నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ బాలుర వసతి గృహాల సంబంధించిన మెస్ కమిటీ సభ్యులు, కేర్ టేకర్స్, హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

డిచ్‌పల్లి : ఇందల్ వాయి, డిచ్ పల్లి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలు, ఇందల్ వాయి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొత్కురి నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చడంలో సఫలీకృతులయ్యారన్నారు రేషన్ కార్డులు, 2 లక్షల రుణమాఫీ కాని వారికి రుణమాఫీ తదితర పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ టి సుధాకర్, ఆరేపల్లి దశరథ్ జంగిలి లక్ష్మి, సుధాకర్ నాయక్, ఆస్పత్రి వైద్యుడు, మండల విస్తరణ అధికారి వై శంకర్, గట్టు కాదరి, మాజీ ఉపసర్పంచ్ నవీన్ గౌడ్, కుమ్మరి గంగాధర్, సొసైటీ మాజీ చైర్మన్ మోచ్చ గోపాల్, రతన్ నాయక్, దర్శపు గంగాధర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య కేక్ కట్ చేశారు.


డిచ్‌పల్లి: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చి మల్లయ్య, పూజారి శేఖర్, కప్పదండి అశోక్, వేముల గంగారెడ్డి, తెడ్డు రమేష్, సింగిరెడ్డి శేఖర్, సల్లూరి గణేష్ గౌడ్, దూలూరి కిషన్ గౌడ్, మారయ్య, అజారుద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోపాల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డితో కలిసి మోపాల్ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ సొసైటీ చైర్మన్లు నిమ్మల మోహన్ రెడ్డి, గంగారెడ్డి, రఘు పటేల్ గుడి ప్రవీణ్ రెడ్డి, నాయకులు, అభిమానులు పాల్గొ న్నారు.

మాక్లూర్: మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి (55) వ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు రవి ప్రకాశ్ ఆధ్వర్యం లో నిర్వహించారు. అనంతరం కస్తూరా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు గంగాధర్ గౌడ్ , వేంకటేశ్వర రావు, బురొల్ల అశోక్ రావు, దయాకర్ రావు, గోవర్ధన్, ప్రవీణ్, జలంధర్, శ్రీనివాస్ గౌడ్, సికిందర్ పాషా, విట్టల్ పాల్గొన్నారు.

బాల్కొండ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌచిడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్పల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని ఆయాగ్రామాల్లో ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ఆధ్వర్యంలో నాయకులు భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్ర అన్నివిధాలా అబివృద్ధి సాధిస్తుందని, ఆయన ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చెలిమెల నర్సయ్య , చెలిమెల శ్రీనివాస్, కుమ్మరి గుండయ్య, సంతోష్ రెడ్డి, హజారే అనిల్, బొక్కల బాలయ్య, డైరెక్టర్ పోతరాజు, పరికీటీ సురేష్, అబ్దుల్ హమీద్, అజీజ్, దుబ్బాక మాజీ సర్పంచ్ ప్రతాప్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

- డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతు శంతన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేసి, మౌలిక సమస్యలు పరిష్కరించి విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతు శంతన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్లూర్, కమ్మర్‌పల్లి, హాసకొత్తూర్, బషీరాబాద్, చౌట్ పల్లి తదితర గ్రామాలలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పర్యటించి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా డిప్యూటీ డిఇఓ, మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు భర్తీ చేయకపోవడంతో పర్యవేక్షణ వ్యవస్థ లేకుండా పోయిందన్నారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు, ఒక గది, ప్రతి పాఠశాలకు ప్రయోగశాలలు ఉండాలనే విద్య రంగంపై నియమించిన పలు కమిషన్‌ల సిఫారసులు దశాబ్దాలుగా అమలు చేయకపోవడం మూలంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గిపోతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి


మాట్లాడుతున్న డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతు శంతన్

రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని శంతన్ డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలన్నారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు పునరావృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. స్థానిక జిల్లాలకు పంపించే కార్యక్రమం వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి గడువు 30 జూన్ 2023తో ముగిసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నుండి రిపోర్టులు తెప్పించుకొని 30 శాతం ఫిట్ మెంట్ తో అమలు చేయాలని కోరారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పరిమితి లేకుండా ఉచితంగా వైద్యాన్ని అందించాలని, వెల్నెస్ సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని విభాగాలకు వైద్యులను నియమించాలని, పెండింగ్లో ఉన్న 4 డీఏలను ప్రకటించాలని, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్న వించారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేలు వర్తింప చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, అప్గ్రేడ్ చేసి పండిట్లకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాల కోరారు. 2020 నూతన జాతీయ విద్యా విధానంలో ఉన్న లోపాలను సవరించి అమలు చేయాలని, కారుణ్య నియామకాలు జాప్యం లేకుండా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి.దాసు, రాసరి పెంటన్న, షేక్ మదర్, తదితరులు పాల్గొన్నారు.

బండారి గ్రూప్ విజయలక్ష్మి హాస్పిటల్లో అన్నదానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడి ప్రాంతంలోని రెడ్ క్రాస్ ఎదురుగా ఉన్న కాలనీలోగల బండారి గ్రూప్ విజయలక్ష్మి హాస్పిటల్ ప్రసూతి స్త్రీ వైద్య సంతాన సాఫల్య లాప్రోస్కోపి కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజ్మెంట్ భోజన్న మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం తమ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఓపి సేవలు ఉచితంగా చూస్తున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లో ఉన్న వారి బంధువులతో పాటు ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వసతులను అందుబాటులో ఉంచామని చెప్పారు. కోత లేకుండా, నొప్పి లేకుండా, మత్తు అవసరం లేకుండా, శస్త్ర చికిత్స (సర్జరీ) లేకుండా, మహిళల యొక్క అన్ని సమస్యలకు లేజర్ చికిత్స అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రి ఇన్ పేషెంట్ అటెండర్స్ ప్రతి ఒక్కరూ బంధుమిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


హాస్పిటల్‌లో అన్నదానంలో పాల్గొన్న పలువురు

ఉపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతిపై వెళ్లిన సాంఘిక శాస్త్ర బోధకులు శ్రీనివాస్ అనే ఉపాధ్యాయునికి పాఠశాలలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస్ అందించిన సేవలను వివరించారు. అనంతరం శ్రీనివాస్‌ను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు గురువుల గొప్పదనం గురించి పలువురు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రామస్వామి, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్, నర్సారెడ్డి, భృగు మహర్షి రామారెడ్డి, శ్రీనివాస్, పద్మ రాజేందర్ గౌడ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా సత్యనారాయణ గౌడ్

- పలువురి సన్మానం


హౌజ్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా సత్యనారాయణ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత జనవరి 31 నుండి రవికుమార్ 11 నెలల పాటు పనిచేశారు. డిఐజి కార్యాలయం నుండి వచ్చిన సత్యనారాయన్ గౌడ్ కు జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి మాట్లాడుతూ.. పట్టణంలో శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తూ న్యాయం చేయాలని అన్నారు. పట్టణంలోని ప్రధాన ట్రాఫిక్ సమస్య పై దృష్టి సాధించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డీజే దయానంద్, జేస్సు ఆనంద్, మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అల్జాపూర్ రాజేశ్వర్, సినియర్ సిటిజన్ అధ్యక్షులు నారాయన్ వర్మ, రాంప్రసాద్, రాజేందర్, డీజే వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరస్తుడికి జైలు శిక్ష

నవతెలంగాణ-బాల్కొండ

దొంగతనాలకు పాల్పడిన నేరస్తుడికి జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం కోర్టు తీర్పు వెల్లడించిందని బాల్కొండ ఎస్ ఐ బి. నరేష్ తెలిపారు. ఈ కేసు వివరాలు వెల్లడిస్తూ రెంజల్ మండల పరిధిలోని కందకుర్తి గ్రామానికి చెందిన దొడ్లే రాజు మే నెలలో 21 న బాల్కొండ గ్రామ శివారులోని లింగమయ్య గుడిలో హుండీ పగలగొట్టి డబ్బులు వెండి వస్తువులు దొంగతనం చేశారు. ఈ విషయమై బాల్కొండ పోలీస్ స్టేషన్ లో గత ఎస్ఐ కే.గోపి కేసు నమోదు చేశారు. అనంతరం కేసు పరిశోధనలో భాగంగా నేరస్తుడిని అరెస్టు చేసి చార్జి షీట్ కోర్టులో దాఖలు చేశారు. ఈ రెండు కేసుల్లో ఏపీపిఓ జి. రామకష్ణ 10 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నేరం రుజువు చేశారు. నేరం రుజువు కావడంతో ఆర్మూర్ కోర్టు ప్రథమ న్యాయమూర్తి వేముల దీప్తి దొడ్లే రాజుకు 12 నెలల సాధారణ జైలు శిక్ష ,1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్ఐ బి. నరేష్ తెలిపారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలకు సత్యశోధక్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-సిరికొండ

హైదరాబాద్‌లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఈనెల 9నుండి 11వరకు స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ 'డైమండ్ జూబ్లీ వేడుకలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన 16మంది విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న 75 వసంతాల స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపన దినోత్సవ 'డైమండ్ జూబ్లీ వేడుకల'కు నిజామాబాద్ జిల్లా నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె సాల్మన్, గైడ్ కెప్టెన్ వనిత ఆధ్వర్యంలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన 8మంది స్కౌట్స్, 8మంది గైడ్స్ కలర్ పార్టీ, క్యాంప్ క్రాఫ్ట్, భౌతిక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. వారిని ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అభినందిస్తూ విద్యార్థులు వివిధ విభాగాలలో చక్కని ప్రతిభానైపుణ్యలను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, గైడ్ టీచర్ వనిత, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి అమరుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యారంగ సమస్యలపై విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిడిఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోటగల్లి గర్ల్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పిడిఎస్‌యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం 50 ఏండ్ల కాలంలో శాస్త్రీయ విద్యావిధానం, అసమానతలు లేని సమాజం కోసం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ అనేకమంది విద్యార్థి రత్నాలు అమరవీరులయ్యారని తెలిపారు. సమాజంలో నేడు మహిళలకు రక్షణ లేదని, నిత్యం మహిళలపై దాడులు జరుగుతున్నాయని విద్యార్థినిలు ప్రతి చోటా ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. స్కాలర్షిప్ ల కోసం, జూనియర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం అమలు కోసం , మహిళా డిగ్రీ కళాశాల కోసం , జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నగర నాయకులు దేవిక, రమ్య, సన బేగం, మల్క్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్-ఆర్మూర్ మార్గంలో వాహనాల దారి మళ్లింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నుండి ఆర్మూర్, నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఆయా మార్గాల్లో వెళ్లే బస్సుల దారి మళ్లిస్తున్నట్టు ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ కె.జాని రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. నిజామాబాద్-ఆర్మూర్ మధ్యలో గల అడవి మామిడిపల్లి గ్రామం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాలను దారి మళ్లిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 10 నుండి డిసెంబర్ 10 వరకు నిజామాబాద్ నుండి ఆర్మూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సులు చిన్నాపూర్, ఆలూర్ గ్రామాల మీదుగా ఆర్మూర్ వెళ్ళాలని, ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు వచ్చే వాహనాలు యదావిధిగా నడపాలని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ : ఎస్ఐ

నవతెలంగాణ-బాల్కొండ

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రిచవచ్చని ఎస్ఐ బి.నరేష్ అన్నారు. బస్సాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సిసి కెమెరాలను ఎస్ఐ బి. నరేష్, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం నేరాలను సిసి కెమెరాలో నమోదయిన దృశ్యాల ఆధారంగా నేరస్తులను గుర్తించడంతో పాటు, నేరం జరిగిన తీరును తెలుసుకోవడం సులభమవుతోంది అని అన్నారు. నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఇంటింటి సర్వే పరిశీలన

నవతెలంగాణ-పర్ని/లింగంపేట్

ఇంటింటి సర్వేలో ఎంపీడీఓ రాజేశ్వర్ సర్వే సిబ్బందితో కలసి శుక్రవారం పరిశీలించారు. కుటుంబంలో సభ్యుల వివరాలు, కుటుంబ ఆదాయ వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి కుటుంబ సభ్యులు తమ సిబ్బందికి వివరాలు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతీ, పంచాయతీ సెక్రటరీ సాయిలు, తదితరులు ఉన్నారు.

సర్వేను పరిశీలించిన ఎంపీఓ

లింగంపేట్ : మండలంలోని మెంగారం, భయంపల్లి, బోనాల్, బాణాపూర్ తాండ, బాణాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న కుల గణన సర్వేను ఎంపీఓ మలహరి శుక్రవారం పరిశీలించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ముందస్తుగా ఇంటి యజమాని పేరుతో స్టిక్కర్లను అంటించాలని ఆయన సూచించారు.

రోడ్డుకు ఇరువైపులా గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని గుడిమెట్ గ్రామంలో గల మహాదేవుని శివాలయానికి వెళ్లే సీసీ రోడ్డుకు ఇరువైపులా వర్షాలతో గుంతలు ఏర్పడి రోడ్డుపై వాహనాలు ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. దీంతో మహాదేవ్ మహారాజు కోరిక మేరకు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మెన్ సత్యం దేవాలయం కోసం రోడ్డుకు ఇరువైపులా మరమ్మతు పనులు చేయించారు. ఇరువైపులా ఉన్న గుంతలను జేసీబీతో పూడ్చి వేయించారు.



జేసీబీతో గుంతల పూడ్చివేత

ప్రజల గుండెల్లో నిలిచిపోవాలి

- ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం


కామారెడ్డి : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


రామారెడ్డిలో..

నసురుల్లాబాద్ : రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల గుండెల్లో చిర స్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డి నిలిచిపోవాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్, బీర్కూర్ బాన్సువాడ పట్టణంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పోచారం, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివద్ధి పనులను కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పాల్త్య విఠల్, మైలారం సొసైటీ చైర్మన్ హనుమంత్ రావు, మాజీ చైర్మన్ అప్పారావు, మాజీ ఎంపిటిసి ఫోరం కన్వీనర్ కంది మల్లేష్, నాయకులు ప్రతాప్‌సింగ్, భానుగౌడ్, భాస్కర్, సాయిరాం, మోహన్, దుర్గి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాస్, యూత్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు పండ్ల రాజు, కౌన్సిలర్ పాత శివ కష్ణమూర్తి, నాయకులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గంగాధర్, గొడుగుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్ పటేల్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కోటగిరి : మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్, రాష్ట్ర నాయకులు కొట్టం మనోహర్, బర్ల మధు, సలీం తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజు, కాంగ్రెస్ నాయకులు వంజరి రవి, బైరయ్య, ఆటెం శీను, గాజుల ఏదుల్, సుప్పాల రాజు, నగేష్, సాయిలు, కాసిం తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి పిట్లం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చీకోటి మనోజ్ హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు ప్రజాపండరి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల కోసం ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసి, గత సంవత్సరం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, నాయకులు రెడ్డి నాయక్, మహమ్మద్ అనీఫ్, రగోతం రెడ్డి, బండి ప్రవీణ్, వడ్ల లక్ష్మీరాజం, నామాల రవి, రంజిత్ , మ్యాదరి గోపి, అంబాయి ప్రసాద్, చింతకుంట కిషన్, ఇసన్నపల్లి బైరు, నామాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రబోయిన స్వామి, నర్సరెడ్డి, నల్లపు శ్రీనివాస్, రాజేందర్, రామస్వామి గౌడ్, మధు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయ్ సాయి రెడ్డి, ధనుంజయ్, జావిద్ ఉద్దీన్, నితిన్, హాజీ ఖాన్, సురేందర్ గౌడ్, ఉబేద్, ఫుర్ ఖాన్ అంజయ్య, ఎమ్మెల్ రాజు, కార్తిక్ యాదవ్, సురేష్ పాటిల్, రాకేష్, రవి, అశోక్, సాయినాథ్, సోక్కుల సాయిలు వినోద్, బుడ్డు, గైని సాయిలు, ప్రభాకర్, శంషుద్దీన్, సిద్ధ సాయిలు, ఎల్ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలోని అంబం(వై) గ్రామంలో తాజా మాజీ సర్పంచులు పిస్కా గంగాప్రసాద్, కంకెల్లి గంగాధర్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక పాఠశాలలోని విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిస్కా భూమయ్య, నేరడి పరుశరాములు, రాజగోల్ల రాజయ్య, తోట సాయిరెడ్డి, కొండెంగల కాకయ్య, కాకరకాయ, తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ : మండలంలో సీఎం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, ఏఎంసి చైర్మన్ హనుమంతు, గంగాధర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : సాలూర మండల కేంద్రంతోపాటు హూన్స గ్రామంలో సీఎం జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హూన్స గ్రామంలో విద్యార్థుల సమక్షంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ చీల శంకర్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మిశంకర్, యూత్ మండలాధ్యక్షులు అశోక్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, మర్కల్ శివకుమార్, మాజీ ఎంపీటీసీ రమేష్ పాల్గొన్నారు.

సదాశినగర్ : మండలంలోని మర్కల్ స్టేజ్ వద్ద సీఎం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, శివ పాటిల్, కోటిలింగారెడ్డి, మాజీ సర్పంచ్ సంగారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

మద్నూర్ : తెలంగాణ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్న శ్రామికుడు రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు, పేదల పెన్నిధి ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం ప్రజల ఆశీర్వాదంతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మండల అధ్యక్షులు దరాస్ సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమాన్లు, స్వామి, రామ్, పటేల్, కొండ గంగాధర్, సాహెబ్రావ్ సచిన్, రమేష్, అమూల్, సంతోష్, పాల్గొన్నారు.

తాడ్వాయి : సీఎం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రపాడులో మండల అధ్యక్షుడు జూకంటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, పులిబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మెట్టు రామచంద్రం, బక్క గణేష్, మాజీ సర్పంచ్ బండారి సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంతోష్ పాటిల్..

సదాశివనగర్ : మండలంలోని ఉత్తనూర్ గ్రామానికి చెందిన సంతోష్ పాటిల్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టు ఆయన తెలిపారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామ చంద్రారెడ్డి, తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కోటగిరిలో..


లింగంపేట్‌లో..


రెంజల్‌లో..


తాడ్వాయిలో..

విద్యతో విజయం సాధించొచ్చు

- ప్రొఫెసర్ జంగం శివకుమార్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ జంగం శివకుమార్

నవతెలంగాణ-తాడ్వాయి

మహిళలు విద్యతో ఏ రంగాల్లోనైనా విజయం సాధించవచ్చునని ప్రొఫెసర్ జంగం శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన విస్డం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో విద్యతోనే మహిళలోకం ముందుకు పోతుందని అందుకు విద్యార్థినిలు సైతం ముందుకు సాగాలని అన్నారు. మండలంలోని దేనికలాన్ చిట్యాల పరిషత్ ఉన్నత పాఠశాలలో సైతం ఈ కార్యక్రమం నిర్వహించారు. అవగాహన సదస్సులో సహకారదాత అంబి నరేందర్‌రావు, ప్రిన్సిపాల్ రాణి, నవనీత, అంబీర్ మనోహర్‌రావు, సంజీవరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కేటీఎస్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గాంధారి

తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 కబడ్డీ పోటీలకు మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి దివాకర్ ఎంపిక అయినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ పరుశురాం తెలిపారు. ఈ నెల 7నుంచి 9వరకు యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామాల్లో జరిగే 68వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరుపున ఆడుతారని వ్యాయామ ఉపాధ్యాయురాలు సోనియా తెలిపారు. పాఠశాల విద్యార్థి ఎంపిక పట్ల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, తదితరులు అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుస్తులు, ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, వెంకన్నగారి బాగారెడ్డి, చిట్టెడి సుధాకర్ రెడ్డి, అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్


నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని గూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన నాణ్యతను ఎల్లారెడ్డి పురపాలక సంఘం చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్, 12వ వార్డు కౌన్సిలర్ నీలకంఠం, తిరుపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సొసైటీ ఏర్పాటు చేయండి

- నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


వినతిపత్రాన్ని అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ

మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నాగిరెడ్డిపేట్ మండలంలో తాండూర్ గ్రామంలో గల తాండూర్‌కు ఇచ్చిన పేట్ సొసైటీలో గ్రామాలు అధికంగా ఉన్నందున సొసైటీ కొన్ని గ్రామాలకు సేవలను అందించలేకపోతుందని ఆత్మకూరు గ్రామంలో మరో నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ఆత్మకూర్ జలాల్పూర్, ఎర్రరం, అచ్చాయిపల్లి, రామక్కపల్లి, మాటూర్, మాసంపల్లి గ్రామాలను కలుపుతూ ఆత్మకూరులో సొసైటీ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.

గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి కృషి

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆదారించే ఆలయాలకు ఇతర మతాలకు చెందిన ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం మైలారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో పరిశ్రమల చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-బోధన్

కుటుంబ సర్వే చేస్తున్నామంటూ ఫ్రాడ్ లింక్స్ పంపిస్తున్న సైబర్ నేరగాళ్ల లింక్ క్లిక్ చేయవద్దని వారివల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సిఐ వెంకటనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపే లింకులను క్లిక్ చేస్తే ఖాతాల్లో ఉన్న డబ్బులు మాయమవుతాయని పేర్కొన్నారు. అలానే మరి కొందరు సైబర్ నేరగాళ్లు కుటుంబ సర్వే ఓటీపీ వస్తుంది చెప్పండి అంటూ ఫోన్ చేసి అడుగుతున్నారని వాటికి స్పందించవద్దని సూచించారు. కాబట్టి సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించడమే లక్ష్యం

- అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శారద

నవతెలంగాణ-ఎడపల్లి



అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య స్థాయితోపాటు ఆధునికమైన టెక్నాలజీతో కూడుకున్న విద్యా బోధన చేయడం.. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించడమే తమ లక్ష్యమని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శారద అన్నారు. మండలంలోని దుబ్బ తండ గ్రామ అంగన్‌వాడీ కేంద్రం టీచర్ శారద శుక్రవారం మాట్లాడారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం, బాల అమృతాన్ని పంపిణీ చేస్తున్నట్టు వివరించారు.

వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు ఇకనుంచి తెలుగులో

- కామారెడ్డి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-బిచ్కుంద

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్‌కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని ఇప్పటి నుంచి తెలుగులో అందిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్.. కామారెడ్డి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగులో ఉండాలని తమ దష్టికి తీసుకురావడంతో అందుకు అనుగుణంగా ఇంగ్లీష్‌లో కాకుండా ఇకనుంచి తెలుగులో అందజేస్తామని పేర్కొన్నారు. ఈ వివరాలు రైతులకు వచ్చే ఎస్ఎంఎస్‌లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చునని సూచించారు. ఇలా ఇవ్వడం వలన రైతులకు అందించే మెటీరీయల్ లిస్ట్‌పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎస్ఎంఎస్ కూడా తెలుగులోనే పంపిస్తామని తెలిపారు. పనికి కేటాయించిన ఏజెన్సీ వారు వచ్చి చేయవలసిన పనిని పూర్తి చేస్తారని పేర్కొన్నారు. రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. విద్యుత్ అధికారులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలం బాట" అని, ఈ కార్యక్రమంలో వంగిన స్థంబాలు, లూజ్ లైన్లను సరిద్దుతున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నికగా ఉండేందుకు దోహదపడుతాయని వివరించారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా.. 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన ప్రకాష్‌ను కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రజా సేవలు అందించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఎల్లారెడ్డి మండల అభివద్ధికి తగిన కషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, ఆశ ముళ్ల సాయిబాబా, మహిపాల్, సుధాకర్, మహేందర్, రాజు, శంకర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలించిన మున్సిపల్ ఏఈ

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపడుతున్నారు. శుక్రవారం బోధన్ మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ పట్టణంలోని రాకాసిపేటలో సర్వేను పరిశీలించారు. ఎన్యూమరేటర్ రాజుకు సర్వేలో భాగంగా పలు సూచనలు చేశారు. తప్పులు లేకుండా సమగ్ర సమాచారంతో ఇంటింటి సర్వే చేయాలని ఏఈ శ్రీనివాస్ సూచించారు.

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

నవతెలంగాణ-భిక్కనూర్

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని మండల ఇన్చార్జి వైద్యాధికారి దివ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమున్న వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, నీరు ఎక్కువగా తాగాలని ఏవైనా సమస్యలుంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సతీష్, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్త రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు చేర్చాలి

• కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నవీపేట్


మాట్లాడుతున్న కలెక్టర్

మండలంలోని అభంగపట్నం గ్రామంలో ఐకెపి సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలును కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించి తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు చేరేలా కృషిచేసి వెనువెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయి గౌడ్, డిసిఓ శ్రీనివాస్ రావు, డిపిఎం సాయిలు, తహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, ఏవో నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ రాష్ట్ర పరిశీలకులుగా మర్కంటి గంగామోహన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తిలక్ స్టేడియం బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లాలో జరిగే స్కూల్ గేమ్స్ అండర్ 19 సాఫ్ట్ బాల్ రాష్ట్ర టోర్నమెంట్ అబ్జర్వర్‌గా జక్రాన్ పల్లి మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ వ్యవహరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగమణి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు పవన్ కుమార్, రాజ్ కుమార్, సంగీతరావు, వెంకటేశ్వరరావు, పి నీరజ రెడ్డి, సుజాత, ప్రేమలత, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయన్ను అభినందించారు.

సిలబస్ పూర్తిచేసి ప్రత్యేక తరగతులు నిర్వహించండి

• ప్రిన్సిపాళ్ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

• వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు తనిఖీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో అన్ని గ్రూప్ ల తరగతులు సక్రమంగా నిర్వహిస్తూ, సిలబస్ పూర్తి చేయించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో రవికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలకు ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయోగశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ తరగతులలో పాల్గొనేలా చూడాలని తెలిపారు. వార్షిక పరీక్షల నిమిత్తం డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేయడంతో పాటు ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ఎంసెట్, ఎప్సెట్ సిలబస్ కూడా విద్యాబోధన చేయించాలని ఆదేశించారు. అలాగే వృత్తి విద్యా కోర్సులైన ఒకేషనల్ నిర్వహిస్తున్న


వృత్తినైపుణ్య శిక్షణా కేంద్రాలు తనిఖీ చేస్తున్న డీఐఈవో

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆయా వృత్తి విద్యా కోర్సుల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను (ఆన్ ది జాబ్ ట్రైనింగ్ కేంద్రాలను) తరచుగా సందర్శించి విద్యార్థులు శిక్షణను పొందడంతో పాటు, సక్రమంగా శిక్షణ ఉపయోగించుకునేలా విద్య బోధన జరగాలని సూచించారు. ప్రతి విద్యార్థి డైరీ నిర్వహణ, నైపుణ్య శిక్షణ పొందిన అంశాలను క్రోడికరించడంతో పాటు ఫైల్‌లను తయారు చేయించాలని ఆదేశించారు. అలాగే ప్రతి జూనియర్ కళా శాలలో విద్యను అభ్యసించడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారిని పరీక్షలకు సంసిద్ధం చేసేలా అధ్యాపకులచే కృషి చేయించాలని ప్రిన్సిపాల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.

2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియెట్ ఒకేషనల్ (వృత్తి విద్య) కోర్సులలో ప్రతి సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలో (ఓ.జే.టీ) ఆన్ ది జాబ్ ట్రైనింగ్ లో ఆగంగా విద్యార్థినులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వృత్తి విద్య నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి వృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో విద్యార్థులు అభ్యసిస్తున్న విధానం, శిక్షణ పొందుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న వృత్తి విద్య కోర్సులకు సంబంధించి నైపుణ్య శిక్షణ ఇస్తున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలలో విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ఆఫీసు అసిస్టెంట్ షిప్ విద్యార్థినులు కంప్యూటర్స్ వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ కోర్సులో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినులకు నర్సింగ్ శిక్షణ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ చేస్తున్న విద్యార్థినులకు ల్యాబ్‌లలో రక్త, మూత్ర పరీక్షలలో నిర్వహణ, కంప్యూటర్ సైన్స్‌లో అభ్యాసం చేస్తున్న విద్యార్థులు కంప్యూటర్ సెక్షన్‌లలో వృత్తి నైపుణ్య శిక్షణను ఆయన తనిఖీ చేశారు. డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ఫిమేల్ గ్రూపు విద్యార్థినులు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న తీరును ఆయన సమీక్షించారు. ఆయన వెంట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్దిరాజ్ అధ్యాపకులు ఎన్. శ్రీనివాస్, వై.భాస్కర్ అస్మాకౌసర్, వెంకట్ రాజ్, వెంకట్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో గంజాయి మత్తు పదార్థాలు నియంత్రణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్స్ డిఎస్పి సోమనాథం, సబ్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమంగా కలిగి ఉండటం, విక్రయం, సరఫరా చేయడాన్ని అరికట్టేందుకు కఠిన శిక్షలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్, పోలీస్ విభాగాలను ఏర్పాటుచేసి, ఈ వ్యాపారాలను అరికట్టడానికి నిరంతరం నిఘా ఉంచుతున్నట్టు చెప్పారు. గంజాయి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం అరికట్టేందుకు ప్రభుత్వానికి సహకరించాలని, ప్రజలతో పాటు వివిధ సంస్థలు, విద్యా సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అల్జాపూర్ దేవందర్, ప్రిన్సిపాల్ ఆర్కే పాండే, ఫాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

• ఈనెల 15 వరకు అవకాశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2024-25 విద్య సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 15 వరకు గడువు పొడిగించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం కోఆర్డినేటర్ బిల్లా రాజేందర్, సీనియర్ అకాడమిక్ కౌన్సిలర్ కడకుంట్ల దశరథం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందడానికి ఇంటర్మీడియట్ పాస్ లేదా ఇంటర్‌తో సమానమైన ఇంటర్మీడియట్ నేషనల్ స్కూల్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ, పాలిటెక్నిక్ మూడు సంవత్సరాల కోర్స్, ఐటిఐ, డైరీ ఒకేషనల్, ఓఏ, ఈఈటి వంటి కోర్సులు పాసైన వారు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. బిఏ, బీకాం, బీఎస్సీ ఆర్ట్స్, కంప్యూటర్ గ్రూపులలో డిగ్రీ మొదటి సంవత్సరం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం పొందేందుకు సంబంధిత ఫీజు వివరాలు www.braouonline. inలో ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత ఫీజులు మీసేవ, ఆన్ లైన్ కేంద్రాల్లో చెల్లించి, దానికి సంబంధించిన రసీదును, స్టడీ సర్టిఫికెట్లను రెండు సెట్ల జిరాక్స్‌లు సంబంధిత అభ్యాసకుల కేంద్రంలో సమర్పించాలని సూచించారు. అదేవిధంగా డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం ఫీజులు చెల్లించేందుకు ఈనెల 15 వరకు అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు 7569841742 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని అభ్యాసకుల సహాయ కేంద్రం కోఆర్డినేటర్ బిల్లా రాజేందర్, సీనియర్ అకాడమిక్ కౌన్సిలర్ కడకుంట్ల దశరథం ప్రకటనలో కోరారు.

చెరువులు ఆక్రమణ కాకుండా చూడాలి

• ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి


చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

ఎక్కడైనా చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడాలని, కబ్జా అయినా చెరువులను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యేపైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో గుండ్ల చెరువులో చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 27లక్షల96వేల చేప పిల్లలను 190 చెరువులోకి విడుదల చేస్తున్నామని తెలిపారు. గుండ్ల చెరువులో 55వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. చేప పిల్లల విడుదల ఆలస్యం అయిందని ప్రభుత్వం మత్స్యకారులపై కపట ప్రేమ చూపుతుందని తెలిపారు. గతంలో వంద శాతం విడుదల చేస్తే ఈ సారి యాభై శాతం చేయడం దురదృష్టం అన్నారు. బీజేపీ ప్రభుత్వం మృత్యకరులకు 75శాతం సబ్సిడీపై వాహనాలు అందజేసింది. విరి అభివృద్ధి కోసం కృషి చేస్తామని చేపలు పట్టే వారు ప్రభుత్వం ద్వారా పొందే అన్ని పథకాలకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో ఫిషరింగ్ అధికారి ఆంజనేయులు, పెంటన్న, కంచెట్టి గంగాధర్, చిన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయండి

• జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అనిల్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి

టిపిటిఎఫ్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం ఉదయం 10 గంటలకు వశిష్ట డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు వై.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మహేందర్‌రెడ్డి, ఫెడరేషన్ సీనియర్ నాయకులు టి.హనుమన్లు, కె.వేణుగోపాల్, కే.రమణ. పి.అంజయ్య హాజరవుతారని పేర్కొన్నారు. వివిధ మండలాల కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందిస్తాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికే, రైతులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్‌కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని ఇప్పటి నుండి తెలుగులో అందిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగు లో ఉండాలని తమ దృష్టికి తీసుకురావడంతో అందుకు అనుగుణంగా ఇకనుండి తెలుగులో అందచేస్తామని పేర్కొన్నారు. ఈ వివరాలు, రైతులకు వచ్చే (ఎస్ ఎం ఎస్) లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎస్ఎంఎస్ కూడా తెలుగులోనే పంపిస్తామని, ఇకపై రైతులు గమనించాల్సిన విషయం ఏమనగా మీ పని గురించి ఎటువంటి సామాగ్రి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, ఏ పని కూడా చేయనవసరం లేదని ఎస్ఈ స్పష్టం చేశారు. పనికి కేటాయించిన ఏజెన్సీ వారు వచ్చి చేయవలసిన పనిని పూర్తి చేస్తారని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి ద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలం బాట" అని, తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగిన స్తంభాలు, లూజ్ లైన్లను సరిద్దుతున్నామని చెప్పారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నా మని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయని పేర్కొన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదని, ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేశారు. 'జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" కూడా చేపట్టామని, ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచుతామని తెలిపారు. ఎర్తింగ్ సరిగ్గా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదరితంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్నాయో వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

పొరపాట్లకు తావివ్వకుండా సర్వే చేయాలి

• సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష


మాట్లాడుతున్న ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పై ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్, సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు లతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో కుటుంబాలకు గుర్తింపు నిర్దేశించిన గడువు ముగిసినందున మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభమవుతుందన్నారు. కుటుంబాల గుర్తింపు సందర్భంగా ఏమైనా ఇబ్బందులు కలిగాయా.. అని సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా కుటుంబానికి సంబంధించిన యజమాని అందించే అన్ని వివరాలను సర్వే పత్రాల్లో పొందుపరచాలన్నారు. కుటుంబ వివరాలు నమోదులో ఎలాంటి పొరపాట్లకు తవివ్వకుండా పకడ్బందీగా సర్వే చేయాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-బాల్కొండ

సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా బాల్కొండ, వన్నెల్ బి, చిట్టాపూర్ 33/11 కె.వి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఏఈ కిషన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రామాయణం, రాజ్యాంగమే మాకు ఆదర్శం

• అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వాల్మీకి జయంతి ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానవులకు శ్రీరాముని జీవిత చరిత్ర ఆదర్శం అని ఆ శ్రీరాముని జీవనమే రామాయణం అన్నారు. రామాయణంరచించిన మహాపురుషుడె వాల్మీకి అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసే కార్యక్రమాన్ని తీసుకున్న ఎస్ సి మోర్చా జిల్లా కమిటీని వారు అభినందించారు.విద్య అనేది ఒక విలువైన సంపద అని విద్యతో పాటు వినయం, విధేయత చాలా ముఖ్యం అని ఎడ్యుకేషన్, హార్డ్ వర్క్, డెసిప్లైన్ ఈ మూడు విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయిస్తాయన్నారు. విద్యార్తులు క్రీడా, సంస్కృతిక, కళ రంగాలలో కూడా రాణించాలని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ భావి తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ,దేవర్ సంజు, పవర్ సాయినాథ్, బోత్ శేఖర్ ముత్యాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

• 283 మందికిపైగా రక్తదానం


రక్తదానం చేస్తున్న యువకులు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి మున్సిపాలిటీలో మెగా రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 283 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇలియాస్ హాజరై, రక్త దానం చేసిన వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్‌రావ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఐవిఎఫ్ సేవాదళ్ స్టేట్ చైర్మన్ డాక్టర్ బాలు, డాక్టర్ జమిల్, పుట్ల అనిల్, వెంకట రమణ, వేద ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాకులు, పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలి

• మండల ప్రత్యేకాధికారి శివకృష్ణ


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శివకృష్ణ

నవతెలంగాణ-ఏర్గట్ల

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి శివకృష్ణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ.. ఇంటివద్దకు వచ్చిన అధికారులకు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, వ్యవసాయ భూములుంటే పట్టా పాస్ బుక్ వివరాలను, చదువుకుంటే తమ విద్యార్హత, ఇంటికి సంబంధించిన స్థితిగతులను తెలపాలని కోరారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కావద్దని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్, పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

టియుసిఐ జిల్లా సదస్సును జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే సదస్సును జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.ముత్తెన్న, ఎం.సుధాకర్ కోరారు. శుక్రవారం నగరంలోని శ్రామిక భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా రష్యా విప్లవానికి జేజేలు తెలియజేస్తూ ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఈనెల 10న సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణ, కే.సూర్యం వస్తున్నారన్నారు. జిల్లాలోని కార్మికులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహోత్తర రష్యా విప్లవం ప్రపంచ దేశాల స్థితిగతులనే మార్చేసిందని, ప్రపంచవ్యాప్తంగా మార్క్సిజం అభివృద్ధి చెందిందనన్నారు. రష్యా విప్లవంలో కార్మిక వర్గమే ప్రధాన పాత్ర పోషించిందని, ఆస్ఫూర్తితో నేటి ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, జిల్లా నాయకులు బి.లింగం పాల్గొన్నారు.

అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే పౌర సమాజం వాళ్ళ చర్యలను తీవ్రంగా ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో పత్రిక విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డీల వేధింపులతో నిజామాబాద్ నగరానికి చెందిన ఇద్దరు గోదావరిలో దూకి ఆత్మహత్య ఘటనకు కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఫైనాన్స్, మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జోరుగా జరుగుతుందని, నిరుద్యోగ యువతను ఉద్యోగాల్లో చేర్చుకొని వారి చేత డబ్బులు వసూలు చేయిస్తూ ఇవ్వని కుటుంబాలపై హింస, దౌర్జన్యం, అవహేళన అవమానం చేయటం వల్ల అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఒక ఫైనాన్స్ వ్యాపారి తన బంధువులకే డబ్బులు ఇచ్చి వ్యాపారం నడవట్లేదు అని కొద్దిరోజులు ఆగమంటే నువ్వు డబ్బులు కట్టకపోతే నీ కిడ్నీలు అమ్ముకొని మరి డబ్బులు తీసుకుంటానని బెదిరించిన ఘటనలు జిల్లా ఎన్నో ఉన్నాయని తెలిపారు. వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య, న్యూడెమోక్రసీ నగర నాయకులు జెల్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జడ్జి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని శుభం కరోతి కళ్యాణ గణపతి ఆలయంలో జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని కోర్టు వద్ద ప్రారంభించిన న్యాయమూర్తి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- ఆలూరు తహసిల్దార్ ఎం.రమేష్



నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని ఆలూరు తహసిల్దార్ ఎం. నరేష్ శుక్రవారం తెలిపారు. మండలంలోని 10 గ్రామాలు ఉన్నాయని, ఇంటింటికి స్టిక్కర్లు సైతం అతికించినట్టు చెప్పారు. భూములు ఉన్నట్లయితే భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు , ఫుడ్ సెక్యూరిటీ కార్డులను దగ్గర పెట్టుకొని వివరాలు చెప్పాలని కోరారు.

జాతీయస్థాయి కథలు, కవితల పోటీల్లో ఏర్గట్ల విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-ఏర్గట్ల

నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సాహిత్య పరిషత్ జాతీయస్థాయిలో నిర్వహించిన కథలు, కవితల పోటీల్లో ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. అఖిలాష్ కథకు మొదటి బహుమతి, రిశ్వంత్‌కు ప్రోత్సాహక బహుమతి, కవితల పోటీలో వేముల రూపక్‌కు ప్రథమ బహుమతి లభించిందని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. వీరికి నవంబర్ 15న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత సాహిత్య పరిషత్‌లో బహుమతి ప్రధానం ఉంటుందని చెప్పారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయులు అభినందించారు.

మద్యం నిషేధానికి అడుగులు

- మద్యం నిషేధం ప్రకటించిన పలు గ్రామాలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పచ్చని సంసారాలను రోడ్డు పాలు చేయడానికి కారణమే కాకుండా, గ్రామీణ ప్రాంతంలో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్న మద్యం నిషేధానికి గ్రామాలు ముందుకు రావడం శుభ పరిణామం. ఒకవైపు ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవడానికి మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తుంది. అంతేకాకుండా మారుమూల ప్రాంతం మొదలుకొని పట్టణాల వరకు మంచి నీళు దొరకని గ్రామం ఉంటుండొచ్చు. కానీ మద్యం దొరకని గ్రామం అంటే లేదు. ఈ నేపథ్యంలో పలు గ్రామాలు మద్యంతో జరిగే నష్టాన్ని గమనించి ఆయా గ్రామాల్లో మద్య నిషేధానికి తీర్మాణం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి.

బాన్సువాడ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో పలు గ్రామాలు మద్య నిషేధం ప్రకటించడంతో అధికారులు వారిని అభినందిస్తున్నారు. ఒకవైపు ఒక్కొక్క గ్రామంలో రెండు నుంచి మూడు మద్యం షాపులు, అంతేకాకుండా చిన్న పల్లెటూరు నుంచి గ్రామాల వరకు ఒక్కొక్క గ్రామంలో 5 నుంచి 10 బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయి. ఏ సమయానికి అవసరమైతే ఆ సమయానికి మద్యం అందుబాటులో ఉండటంతో గ్రామీణ ప్రాంతంలో ప్రశాంతతకు భంగం కలిగిస్తుంది మద్యం అని గుర్తించారు గ్రామ పెద్దలు, యువత. ఇంకేముంది గ్రామాలలో మద్య నిషేధం చేయడానికి అందరూ అడుగులు వేస్తున్నారు. వారు వేస్తున్న అడుగులకు గ్రామ పెద్దల నుంచి, మహిళల నుంచి మంచి స్పందన రావడంతో గ్రామాలలో మద్య నిషేధం విధిస్తున్నారు. మొట్టమొదటిసారిగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామంలో మద్య నిషేధానికి నెలక్రితం ముందుకు రావడంతో మిగతా గ్రామాలు కూడా ఆ వైపు అడుగులు వేస్తున్నాయి. పక్షం రోజుల క్రితం దేశాయిపేటలో గ్రామ పెద్దలు, యువత కలిసి మద్య నిషేధానికి తీర్మానం చేశారు. దీనికి అందరూ ఆమోదముద్ర వేశారు. దేశాయిపేట గ్రామస్తులను ఆదర్శంగా తీసుకొని కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవ్‌పల్లిలో మద్య నిషేధానికి ముందుకు వచ్చారు. గ్రామాలలో గొడవలకు కారణం అవుతున్న మద్యాన్ని నిషేధించాలని గ్రామస్తులందరూ తీర్మానం చేశారు. గ్రామస్తులు చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరైనా మద్యం తాగినా.. మద్యం అమ్మకాలు జరిపినా.. భారీ జరిమానా వేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం ఇచ్చిన వారికి రూ.20వేల వరకు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని బహిరంగంగా ప్రకటించారు. మద్యం మత్తులో సంసారాలు చిన్నాభిన్నం కావడంతో పాటు మద్యం మత్తులో యువకులు రోడ్డు ప్రమాదానికి గురైన కుటుంబాలు వీధిన పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించవద్దని గ్రామస్తులు తీర్మానం చేస్తున్నప్పటికీ ఎక్సైజ్‌శాఖ ప్రోత్సహించకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాలలో ముఖ్యంగా చిన్నారులపై, మహిళలపై, లైంగిక వేధింపులు, కుటుంబాలలో గొడవలు, గ్రామాలలో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్న మద్యం నిషేధించాలని స్వచ్ఛందంగా గ్రామాల ప్రజలు ముందుకు రావడాన్ని బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, బొమ్మన్ దేవ్‌పల్లి గ్రామస్తులు తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. మిగతా గ్రామాలు సైతం వీరిని స్ఫూర్తిగా తీసుకొని మద్యం నిషేధానికి ముందుకు రావాలంటూ పిలుపునిస్తున్నారు.



విద్యార్థులు ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలి

- ప్రిన్సిపాల్ సుధారాణి



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యార్థులు ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ సుధారాణి అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో దసరా సెలవుల్లో ఇంటెన్షిప్‌లో పాల్గొన్న ఇంటర్ రెండవ సంవత్సర విద్యార్థులకు జక్రాన్‌పల్లి ఆదర్శ పాఠశాలలో సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న విద్యతో పాటు నైపుణ్యాన్ని పెంచే వోకేషనల్ కోర్సులైన మల్టీ మీడియా అప్పారల్ క్రీడలను జక్రాన్‌పల్లి ఆదర్శ కళాశాలలో విజయవంతంగా నడిపిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటెన్షిప్‌లో విద్యార్థులు చూపించిన నైపుణ్యతను గుర్తించి గవర్నమెంట్ ప్రతిభా సర్టిఫికెట్స్‌ను ఇవ్వడమనేది సంతోషించదగిన విషయం అన్నారు. స్టేట్ కోఆర్డినేటర్ సురేంద్ర మాట్లాడుతూ.. పిల్లలు క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ జరిగే వర్కును అబ్జర్వ్ చేస్తే చెప్పేదానికంటే చూసి నేర్చుకునేది చాలా ఎక్కువగా అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ సురేష్, స్వాతి, కంచరి రవికుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి.. మా జీవితాలను అంధకారంలోకి నెట్టకండి

- మాదిగ విద్యార్థి ఉద్యమ నాయకుడు గడ్డం సంపత్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగ, ఉపకులాల జీవితాలను అంధకారంలోకి నెట్టవద్దని మాదిగ విద్యార్థి ఉద్యమ నాయకుడు గడ్డం సంపత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సుప్రీంకోర్టు నిర్ణయం తరువాత మొదటగా మన రాష్ట్రమే ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. అయినప్పటికీ ఆర్డినెన్స్ తేకుండా ఉద్యోగ ప్రకటనలు చేయడం వల్ల మాదిగలు, ఉపకులాల వారు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాపోయారు. మూడు దశాబ్దాల మాదిగల న్యాయమైన ఆకాంక్షను సుప్రీంకోర్టు గుర్తించిందని అలాగే ఆయా రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. మన పక్క రాష్ట్రం కర్ణాటక, అలాగే హర్యానా ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయని తెలిపారు. తెలంగాణలో మాత్రం మూడు నెలలు దాటినా వర్గీకరణ హామీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. దయచేసి మాదిగల ఆవేదనను రాజకీయ కోణంలో చూడొద్దని తెలిపారు. ప్రస్తుతం జరగబోయే గ్రూపు -3, అలాగే గ్రూపు 2లో ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ అమలు చేయాలన్నారు. లేకుంటే మాదిగలు, ఉపకులాల వారు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

న్యాయస్థాన దినోత్సవం సందర్భంగా బోధన్‌లో ర్యాలీ

నవతెలంగాణ-బోధన్

న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం బోధన్ పట్టణంలో న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీలో భాగంగా అందరికి ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్నట్టు పారాలీగల్ వాలంటర్ పద్మాసింగ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బాలలు, వద్దులు, మహిళలకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్నవారందరూ ఉచిత న్యాయం పొంద వచ్చన్నారు. ప్రజలకు అవగాహన కల్పించ డానికి ఈ ర్యాలీ నిర్వహించినట్టు ఆమె తెలిపారు. ఈ ర్యాలీలో న్యాయ సేవా సంస్థలు పారాలీగల్ వాలంటీర్లు, మీడియేటర్స్, విద్యా వికాస్ కాలేజీ విద్యార్థులు, సాయేంద్రనాద్ జాదవ్ , అధ్యాపకులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీకష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాకేష్‌రెడ్డి, కిషోర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పలువురు

ఆర్పీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- మెప్మా ఆర్పీల జిల్లా అధ్యక్షురాలు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ధోండి స్వర్ణలత
- మెప్మా ఆర్పీల జీవో 164 రద్దు చేయాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆర్పిలకు వివోఏల మాదిరిగా ప్రత్యేక నిధులు కేటాయించాలని మెప్మా ఆర్పీల జిల్లా అధ్యక్షురాలు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ధోండి స్వర్ణలత కోరారు. మెప్మా ఆర్పీల జీవోను 164ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అలాగే ఆర్పిలకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్పిలకి డ్రెస్ కోడ్ ఇవ్వాలి, నెలనెల వేతనం ఇవ్వాలన్నారు. సుమారు 6000 మంది ఆర్పీలుగా పనిచేస్తున్నామని తెలిపారు. జీవో 164 మార్చాలని గత పురపాలక శాఖ మంత్రికి అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులందరికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. వివోఏల మాదిరిగా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి నెల మెప్మా ఆర్పిలకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న క్యాబినెట్ సమావేశాలలో జీవో 164ని రద్దు చేస్తూ, ప్రత్యేక బడ్జెట్‌ను మెప్మా ఆర్పీల కేటాయిస్తూ నెలనెలా వేతనం వచ్చేలాగా చేయాలని ఆర్పిల అందరి తరపున స్వర్ణలత ప్రభుత్వానికి విన్నవించారు.

ట్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష పడిన ఘటన బోధన్‌లో చోటుచేసుకుంది. మద్యం తాగి వాహనం నడిపిన ఒక్కరిని బోధన్ పట్టణ పోలీసులు న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా.. బోధన్ కోర్టు సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ శేషతల్పసాయి విచారణ చేసి నిందితుడికి మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు.

టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన ఆర్ఎంపి, పిఎంపిలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘం ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, పుల్గం మోహన్ లహైదర్ గూడ ఎంఎల్ఏ క్వాటర్స్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అభయ హస్తంలో పొందుపరిచిన తెలంగాణలోని ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి 2009 జిఓ ఎంఎస్ 1273 యాక్ట్ ప్రకారం సర్టిఫికెట్స్ జారీ చేస్తామని చెప్పి న అంశాన్ని గుర్తు చేశారు. ఈ అంశంపై ఈ నెల 13 న గాంధీ భవన్ హైదరాబాద్‌లో రాష్ట్ర నాయకులతో చర్చిద్దామని తెలిపారన్నారు. సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆర్ఎంపి, పిఎంపి పాల్గొన్నారు.



పిసిసి అధ్యక్షున్ని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలు

నూతన డీఈఓకు సన్మానం



డీఈవోను సన్మానిస్తున్న పూర్వ ఛాత్రోపాధ్యాయులు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన డీఈవో అశోక్ ను శుక్రవారం 1987-88 బ్యాచ్ పూర్వ ఛాత్రోపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. 36 సంవత్సరాల క్రితం తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మిర్దాపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, పీఆర్టియు జిల్లా మహిళా కార్యదర్శి సుజాత, లింబాద్రి, ఎస్.సుజాత, సుమ, లీలా, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి

- శ్రీరామ ఆర్థో వైద్య నిపుణులు ఎం.సాహితీ పటేల్



నవతెలంగాణ-ఆర్మూర్

నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లకు లోనవుతున్నారని, క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణానికి చెందిన శ్రీరామ ఆర్థో హాస్పిటల్ ఆర్థో వైద్య నిపుణులు ఎం. సాహితీ పటేల్ శుక్రవారం నవ తెలంగాణకు తెలిపారు. నేడు ఎక్కువమంది ప్రజలు మోకాళ్లు, కీళ్ల నొప్పులతో ఇబ్బందులకు గురవుతున్నారని, ఆహార నియమాలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చలికాలంలో వేడివేడి ఆహారాన్ని తీసుకొని డైట్ పాటించాలని చెప్పారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఉదయం సన్‌లైట్ అందేలా చూడాలని అన్నారు. నేడు 25 సంవత్సరాల వయసు తర్వాతనే తుంటి బొక్కలు అరిగిపోవడం, మోకాళ్ళ చిప్ప మార్పిడి ఎక్కువ ఖర్చు అవుతున్న, తమ హాస్పిటల్లో తక్కువ ఖర్చుతోనే చేస్తున్నట్టు తెలిపారు.

నూతన డీఈఓకు సన్మానం

నవతెలంగాణ-బోధన్



నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్‌ట్రక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు టీ.కేశవ కుమార్, జిల్లా అధ్యక్షులు లింబూరి లక్ష్మణ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఎస్ఎస్ఏ ఉద్యోగులు అయిన పీటీఐల సమస్యలను పరిష్కరించాలని, వేతన పెంపునకు కృషి చేయాలని డీఈఓకు విన్నవించారు.

దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ లో ఇళ్ళు కూల్చి నల్గొండ నుండి రేవంత్ పాదయాత్ర చేయడం విడ్డురంగా ఉందని, రేవంత్ సర్కార్ కు దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. నల్గొండలో ముఖ్యమంత్రి రేవంత్ మొదలు పెట్టిన మూసి పరివాహక పాదయాత్రపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ పుట్టినరోజు సందర్భంగా ఈ ఒక్క రోజైనా రాష్ట్ర ప్రజలకు గుర్తుండిపోయేలా ఏదైనా ఉపయోగపడే మంచి పని చేస్తారని భావిస్తే, మూసి పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే అబద్ధపు ప్రచారానికి శ్రీకారం చుట్టరన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసారని పాదయాత్ర చేస్తున్నారా... రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసారని పాదయాత్ర చేస్తున్నారా... మహిళలకు 2500 ఇచ్చారని పాదయాత్ర చేస్తున్నారా... ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని పాదయాత్ర చేస్తున్నారా అని ఏద్దేవా చేశారు. మూసి పరివాహక ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకొని కట్టుకున్న పేదోళ్ల ఇళ్లను హైదరాబాద్‌లో కూల్చి.... నల్గొండలో పాదయాత్ర చేసి ఎవరిని ఓదార్చుతారు అని ఏద్దేవా చేసారు. దమ్ముంటే రేవంత్ సర్కార్ హైదరాబాద్ లో కూల్చిన ఇళ్ళ దగ్గర నుండి పాదయాత్ర మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.

కుటుంబ సర్వే తనిఖీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామపంచాయతీలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ కిరణ్‌కుమార్ కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎన్యూమరేటర్లకు, పంచాయతీ కార్యదర్శి సర్వేకు సంబంధించి తగు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.నరసయ్య, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శ్రీమతి హారిక, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ భవన్‌లో రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజాసేవలో ఉంటూ ప్రజల మధ్య తిరిగే నాయకుడన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను అమలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణు రాజ్, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి విపుల్‌గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్, జిల్లా సేవా అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని అభయహస్తం కాలనీలో మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని కాలనీ ప్రజలు సంబరాలు చేసుకున్నారు.

జక్రాన్‌పల్లి :మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేక కట్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎక్స్ ఎంపీపీ అనంత్‌రెడ్డి మాజీ సర్పంచులు కాటిపల్లి నర్సారెడ్డి, జక్కం చంద్రకళ బాలకిషన్, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అభిలాష్ పాల్గొన్నారు.

ఏర్గట్ల :సీఎం జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మండల కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణం లోని సీ కన్వెన్షన్ హాల్ లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణంలోని డిఫెండమ్ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమంతో సిద్దుల గుట్టలో వసతి గృహాల కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్ ,మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఎస్ కె బబ్లు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ : రక్తదానం చేస్తున్న పలువురు

తోటి విద్యార్థికి చేయూత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన బక్కూరి శైలజ భర్త గత కొన్ని సంవత్సరాల క్రితం అకాల మరణం చెందారు. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న 2001-2002 తనతోపాటు పదవతరగతి చదవిన తోటి విద్యార్థులంతా కలిసి రూ.50 వేలు ఆమె కూతురు పైచదువుల కోసం పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా శైలజ కుటుంబ సభ్యులు పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.